తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
4 నవంబర్ 2025
పేజీలు : 08






## వర్షాకాలం పంట కొనుగోలుకు సర్వం సిద్ధం

- **జిల్లాలో మొత్తం 185 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

**ములుగు ప్రతినిధి, నవంబర్03 (జనంసాక్షి) :** పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యం లో ఖరీఫ్ (వర్షాకాలపు) 2025-26 పంటకాలంలో రైతుల వద్ద నుండి వరి ధాన్యం ను నేరుగా మద్దతు ధర కు కొనుగోలు చేయుటకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా కొనుగోలు చేయుటకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరిగింది. జిల్లాలో ఉన్న రైతులకు,ప్రజలకు ఖరీఫ్ 2025-26 వానాకాలం సీజన్లో రైతుల వద్ద నుండి వరి ధాన్యం మద్దతు ధర క్రింద కొనుగోలు చేయుటకు మొత్తం 185 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయుటకు జిల్లా యంత్రాంగం నిర్ణయించడం జరిగింది. ఇందులో మహిళా సంఘాల ద్వారా 60 కేంద్రాలు, ప్రాథమిక సహకర సంఘాల ద్వారా 99 కేంద్రాలు, రైతు ఉత్పాదక సంస్థ ద్వారా 8 కేంద్రాలు మరియు గిరిజన సహకార సంస్థ ద్వారా 18 కేంద్రాలు నిర్వహించుటకు అనుమతి మిగతా 9లో..

# చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

- **దశలవారీగా ఐటీడీఏ ల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం**
- **ప్రభుత్వ స్పందించకుంటే ఎమ్మెల్యేల ఇల్లు ముట్టడి వార్పు కార్యక్రమాలు నిర్వహిస్తాం**
- **శీతాకాలం సమావేశంలో అసెంబ్లీ తీర్మానం చేయాలి**



**ఏటూరునాగారం, నవంబర్ 03(జనంసాక్షి) :** లంబాడీలను ఎస్టీ జాబితా రిజర్వేషన్ నుండి తొలగించాలని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూణెం శ్రీనివాస్, వైస్ చైర్మన్ వట్టం ఉపేందర్ లు డిమాండ్ చేశారు. అదనపు ఏజెంట్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఏ ఏటూరునాగార%శీ% ఆదివాసి సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన అవినీతి పత్రం ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా కి అందజేశారు. ముందుగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342(1)(2) ప్రకారం లంబాడ, బంజారాలను షెడ్యూల్ క్యాస్ట్. షెడ్యూల్ ట్రైబ్స్ జాబితాలో గుర్తించనటువంటి వారికి షెడ్యూల్ ట్రైబ్స్ రిజర్వేషన్ నిలుపుదల చేయాలిని డిమాండ్ చేస్తూ సోమవారం ఏటూరునాగారం కొమరం భీం జైంక్షన్ నుండి ఐటిడిఏ కార్యాలయం వరకు ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు ప్రకారం డోలి వాయిద్యాలతో దింస నృత్యం చేస్తూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూణెం శ్రీనివాస్, వైస్ చైర్మన్ వట్టం ఉపేందర్ లు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(1), (2) ప్రకారం షెడ్యూల్డ్ తెగల జాబితాను ప్రకటించడం, సవరణ చేయడం వంటి నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వ సిఫార్సులు, ట్రైబల్ అడ్వైజరీ కమిటీ అభిప్రాయం, పార్లమెంట్ చర్చలు రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాల ఆధారంగా మాత్రమే జరగవలసి ఉంది. అన్నారు. కానీ 1976 సంవత్సరంలో ఆర్టికల్ 342 సబ్ క్లాస్(2)కు విరుద్ధంగా ట్రైబల్ అడ్వైజరీ కమిటీ తీర్మానం లేకుండా ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా, పబ్లిక్ హియరింగ్ లేకుండా, అసెంబ్లీ తీర్మానాలు లేకుండా, లోక్ సభ తీర్మానం లేకుండా వాటి ప్రొసీడింగ్స్ పాటించకుండా, రాజ్యసభ ఆమోదం లేకుండా లంబాడా, బంజారాలను అమైన్మెంట్ యాక్ట్ 108/1976 సంవత్సరంలో ద్వారా గెజిట్ విడుదల చేయడం వలన ఆదివాసీలకు దక్కవలసిన రిజర్వేషన్ ఫలాలు లంబాడ, బంజారాలకు ప్రభుత్వం కల్పిస్తుంది.అయితే అమైన్మెంట్ యాక్ట్ 108/1976 ప్రకారం ఎస్టి మిగతా 9లో..

## రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనలకు మేరకు
# పత్తి కొనుగోలు చేయాలి

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 3, (జనంసాక్షి) :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలో గల మహేశ్వరి కాటన్స్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 3 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఇటీవల వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో పత్తి ఉత్పత్తి తక్కువ అయిందని, సి సి ఐ ద్వారా మద్దతు ధరతో రైతుల వద్ద నుండి తేమ శాతం, ఇతర నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో 8నుండి సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యటన

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని పలిమెల, మహాముత్తారం మండలాల్లో ఈ నెల 8నుండి 15 వరకు సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యటించనున్నందున అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్సోరి నుండి మొత్తం 12 మంది సివిల్ సర్వీసెస్ అధికారులు పర్యటన నిమిత్తం జిల్లాకు రానున్నారని, పలిమెల, మహాముత్తారం మండలాల్లో వసతి, భోజన సౌకర్యాలు ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన ఉంటుందని సంబంధిత శాఖలు విభాగాలవారీగా నోట్స్ సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల ఫీల్డ్ విజిట్ అనంతరం అధికారులు పర్యటనపై ఫీడ్ బ్యాక్, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కోసం నివేదికలను తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో భారీ గుంతలు పూడ్చిన - జాడి వెంకటేశ్వర్లు



గంగారం నవంబర్ 03 (జనం సాక్షి) కొత్తగూడ మండల కేంద్రం నుండి గంగారం మండలానికి వెళ్లే ప్రధాన రహదారి మార్గం మధ్యలో భారీ గుంతలు ఏర్పడి వాహ నదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కో వడం భారీ వాహనాలు వచ్చినప్పుడు అందులో ఇరుక్కుపోయి రాకపో కలకు అంతరాయం ఏర్పడడం అత్ యవసర సేవలకు అంతరాయం ఏర్పడడం ఇలాంటి ఇబ్బందులను గమనించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారు వారి బృందంతో స్థానికంగా ఏర్పడ్డ భారీ గుంతలను పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేయడం జరిగింది. భారీ గుంతలను పూడ్చి రవాణా వ్యవస్థకు సహకరించినందుకు గాను వారికి వాహనదారులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## చిరస్మరణీయుడు మాచర్ల రమణయ్య11500/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన దాతలు



**టేకుమట్ల నవంబర్ 03 జనం సాక్షి**టేకుమట్ల చేనేత పారి( శామిక సహకార సంఘం వ్యవస్థాపకులు మాజీ అధ్యక్షు లు మాచర్ల రమణయ్య చిర స్మరణీయుడు అని వక్తలు అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన చిత్ర పటానికి వారు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత కార్మికు లకు అనునిత్యం అండ దండగా ఉంటూ వారి కష్ట సుఖాల్లో పలుపంచుకున్న గొప్ప వ్యక్తి రమణయ్య అని అన్నా రు.ఆయన అనారోగ్యం తో మృతి చెందటం బాధకరం అని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆకుటుంబానికి మనోధైర్యం కల్పించి 11500/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొలాల సరోత్తం రెడ్డి, ఎంపీటీసీ ఆది సునీత రఘు, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,మాజీ ఉపస ర్పంచ్ నిమ్మల స్వామి,బొల్లు సరోత్తం రెడ్డి, బందెల నరేష్,ఎలవేని రాజేందర్,బొడ్డు సదాన ందం, రేణుకుంట్ల శ్రీధర్,నిమ్మల దేవేందర్,చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మాచర్ల మహేందర్, దూడం రాములు,మాజీ వార్డ్ సభ్యులు అంబాల పైడి,పెంట రంజిత్, మాచర్ల రాజేందర్, మాచర్ల అంబాల రమేష్, మాచర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల అక్టోబర్ 3 (జనం సాక్షి):**పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు %శ్రీశీ% సోమవారం రోజున సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధరను పొందాలని అన్నారు.8 నుండి 12 శాతం వరకు తేమ శాతం ఉండడం వలన రైతులు నష్టపోతున్నారని 20 శాతం తేమ ఉండే విధంగా కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ఎకరాకి 7 క్వింటాళ్లు కొనుగోలు చేయాలనే నిబంధన కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి, 12 క్వింటాలు కొనుగోలు చేసేలా రైతుకు సహకరించాలన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, అధికారులు వెంటనే సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించేలా సహకరించాలని అధికారులను కోరారు. అంతకుముందు కనీస మద్దతు ధర పోస్టర్ ను ఆవిష్కరించారు.

# ఇగ్నో హైదరాబాద్ రీజినల్ సెంటర్ నూతన డైరెక్టర్ గా వరంగల్ ముద్దుబిడ్డ

## బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రాజు బోల్లా

**వరంగల్ ఈస్ట్, నవంబర్03 (జనం సాక్షి**ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం మొట్ట మొదటి రీజనల్ సెంటర్ అయిన ఇగ్నో హైదరాబాద్ రీజినల్ సెంటర్ నూతన రీజనల్ డైరెక్టర్ గా డాక్టర్ రాజు బోల్లా నియమితులయ్యారు. డాక్టర్ రాజు తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లా, నెక్కొండ మండలం, సూరిపల్లి గ్రామం నుండి తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి నేడు ఇగ్నో హైద్రాబాద్ రీజనల్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం పలువురికి ఆదర్శప్రాయం. డాక్టర్ రాజు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం నుండి బాటనీలో పీజీ, పి.హెచ్.డీ. పూర్తి చేసి, మొదటగా జనగాంలోని ఏబీవీ కళాశాలలో లెక్చరర్ గా పని చేశారు, ఆ తర్వాత 2011లో కేరళ ఇగ్నో త్రివేండ్రం రీజనల్ సెంటర్ అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ గా పనిచేసి, ఆ తర్వాత ఇగ్నో హైదరాబాద్ రీజినల్ సెంటర్ కు బదిలీ అయ్యాక 2023 నుండి డిప్యూటీ డైరెక్టర్ గా సేవలందిస్తున్నారు. ఇగ్నో హైదరాబాద్ రీజినల్ సెంటర్ పరిధిలో అడ్మిషన్ల ప్రక్రియ, కొత్త అధ్యయన కేంద్రాల కేటాయింపు, పలు ఇగ్నో అడ్మిషన్ల మరియు ప్రమోషన్ ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తూ యూనివర్సిటీ ఉన్నతాధి కారుల ప్రశంసలు పొందడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ ప్రస్తుతం హైద్రాబాద్ రీజనల్ సెంటర్ కు డైరెక్టర్ గా నియామకం అవ డం సంతోషంగా ఉం దని దేశంలో ఇగ్నో మొదటి రీజినల్ సెంట ర్ అయిన హైదరాబాద్ రీజినల్ సెంటర్ ను మరింత ప్రగతి పథం లో ముందుకు నడిపే విధంగా కృషి చేస్తానని,




తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్నత విద్యలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచడానికి కృషి చేస్తా నని, ముఖ్యంగా దూర విద్య అందని మారుమూల, గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో ఇగ్నో సేవలను మరింత విస్తరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. డాక్టర్ రాజు బోల్లా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా హైదరాబాద్ రీజినల్ సెంటర్ సిబ్బంది మరియు పలు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లు మరియు అకాడమిక్ కౌన్సిలర్లు అభినందనలు తెలిపారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే జాతీయ అవార్డుకు మండల సురేందర్ ఎంపిక

**భీమదేవరపల్లి, నవంబర్ 3 (జనం సాక్షి):**భారతీయ దళిత సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో డిసెంబర్ 12, 13 తేదీల్లో న్యూ ఢిల్లీలో జరగనున్న 41వ జాతీయ సదస్సులో తెలంగాణకు మరో గౌరవం దక్కింది. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సామాజిక వేత్త బీసీ ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మండల సురేందర్ పద్మశాలి మహాత్మా జ్యోతి రావు పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు-2025 కు ఎంపికయ్యారు.ఈ విషయాన్ని భారతీయ దళిత సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.సుమనాక్షర్ న్యూ ఢిల్లీలో అధికారికంగా ప్రకటించారు.అవార్డు ప్రదాన కార్యక్రమం డిసెంబర్ 12న ఢిల్లీలో ఘనంగా నిర్వహించనున్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో మండల సురేందర్ సామాజిక న్యాయం సమానత్వం కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా గుర్తింపు పొందారు.ప్రత్యేక తెలంగాణ సాధనలో ఆయన కీలక పాత్ర పోషించారు.రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పేద ప్రజల సంక్షేమం కోసం వివిధ వేదికలపై ఆయన చురుకుగా పాల్గొని ఉద్యమాలు నడిపారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి బహుజనుల సాధికారతకు కృషి చేశారు.తన ఎంపికపై మండల సురేందర్ మాట్లాడుతూ.. ఈ అవార్డు నాకు దక్కడం ఒక గొప్ప గౌరవం.నా కృషిని గుర్తించిన భారతీయ దళిత సాహిత్య అకాడమికి ముఖ్యంగా డాక్టర్ జితేందర్ మను కు (అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, దక్షిణ రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ) మరియు నాకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తున్న చిప్ప వెంకటేశ్వర్లు నేతకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ అవార్డు నాతో పాటు నా బాధ్యతను కూడా పెంచింది. భవిష్యత్తులో బహుజనుల హక్కుల కోసం సమాజంలోని అంతరాలను తొలగించే దిశగా నా పోరాటాన్ని కొనసాగిస్తాను.ప్రజల పక్షాన నా సేవలు ఎల్లప్పుడూ కొనసాగుతాయి అని పేర్కొన్నారు.మండల సురేందర్ ను ఎంపిక మండల ప్రజలకు గర్వకారణమని ప్రాంతీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు అభినందించారు.






## కోటగుళ్లలో ఘనంగా కార్తిక సోమవారం పూజలు

**గణపురం,నవంబర్03(జనం సాక్షి):** కార్తీక మాసోత్సవాల్లో భాగంగా రెండవ సోమవారం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపే శ్వరాలయం కోటగుళ్ళ లో ఘనంగా స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు, విజయ దంపతులు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మీ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. సోమవారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మహిళలు తర లివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని దీప దానాలు చేశారు. నాగేంద్రుని వద్ద ఉసిరి ,మారేడు మేడి తెల్లజిల్లేడు రావి చెట్ల వద్ద ఉసిరికాయలతో దీపాలను వెలిగించారు. పూజా కార్యక్ర మాలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్ర సాదాలను అందజేశారు.



## కుంకుమేశ్వర ఆలయంలో లక్ష బిల్వార్చన



**పరకాల, నవంబర్ 3 (జనం సాక్షి):** పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రోజున లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. గందే సదానందం జగత్ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ కోమల్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కొలువురి రాజేశ్వరరావు, మహా రుద్రయాగ సమితి అధ్యక్షులు ఎర్ర లక్ష్మణ్, కన్వీనర్ గంధ రవి, కో కన్వీనర్ ఆముదాల పెల్లి అశోక్, పోచురాజు వెంకట్ రెడ్డి,బండి రాజేష్, అడగని ప్రశాంత్ భక్తులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**బచ్చన్నపేట నవంబర్ 3 (జనంసాక్షి):** తుఫాన్ వల్ల వరి పంట నష్టపోయిన రైతులను వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో గద్ద కుమారస్వామి అనే రైతు కు సంబంధించిన పంట పొలాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ తో కలిసి మొంథా తుఫాన్ కు నష్టపోయిన పంటను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతు పండించిన టువంటి పంట చేతికి వచ్చిన తర్వాత మొంథా తూఫాన్ కి పూర్తిగా నీలమట్టం అయిందని గ్రామంలో ఎటువంటి పంట నష్టం జరగలేదని అధికారులు ఎన్ మోరేషన్ చేయకుండా ఈ డాటను పంపకపోవడం చాలా బాధాకరం అన్నారు. ప్రతి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మినర్సయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకలా ఉమరని, రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్, బల్ల శ్రీనివాస్, బేజడి బీరప్ప,



మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, చిమ్మాల నరేందర్ రెడ్డి,కురెళ్ళ వెంకన్న, శేసిధర్ రెడ్డి, మండల నాయకులు పెండం నాగేష్, చక్రపాణి,రమేష్,వెంకటేష్, రాంబాబు ,సాంబయ్య , గ్రామ మండల జిల్లా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు తమ పంటను దళారులకు అమ్మి మోసపోవద్దు



**నెరడిగొండ నవంబర్ 3 (జనంసాక్షి) :** ఇటీవల కురిసిన వర్షానికి తడిసిన ప్ర తి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.సోమవారం రోజున బోథ్ నియోజకవర్గం లోని నేరడిగొండ బోథ్ ఇచ్చోడ తాంసి భీంపూర్ మండల కేంద్రలలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సోయాబిన్ మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను, అలాగె బోథ్ మండల కేంద్రంలోని స్థానిక జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల మీద ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు.కిషన్ కపాస్ యాప్ ద్వారా రైతులకు చాలా ఇబ్బందులు వస్తున్నాయి ఆ యాప్ ఇప్పుడే అమలు చేయకుండా క్రమ క్రమంగా యాప్ మొదలు పెట్టాలని అన్నారు.చాలా మంది రైతుల వద్ద సెల్ ఫోన్లు లేవు ఉన్న నెట్వర్కులు లేవు కావున ఈ ఒకటి రెండు సంవత్సరాలు పాత పద్ధతి ద్వారానే పత్తి కొనుగోలు చేయాలన్నారు.రైతులు ఎవరుకూడా దళారులకు పంట అమ్మి మోసపోవద్దు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వ కుటుంబం అపూర్వ సమ్మేళనం



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 03(జనంసాక్షి) :** 40 ఏళ్ల ప్రస్తావన కల్వ కుటుంబం అపూర్వ పరిచయ వేదికఉమ్మడి వరంగల్ జిల్లా కి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారు ఒకే వేదికమీద కలుసుకున్న వేళ ఐనవోలు పుణ్యక్షేత్రం లో నాలుగు వసంతాల తరువాత మూడు తరాలకు చెందిన ఆత్మీయులందరూ ఒక చోట పరిచయ వేదికగా ఏర్పాటు చేసుకొని ఆనంద సంతోషాలతో ఆత్మీయంగా కలుసుకొని వారి వారి కుటుంబ సభ్యులను ఈ తరం పిల్లలకి పరిచయం చేసినారు.అనంతరం మూడు తరాల తాతలకు అమ్మమ్మ నాయనమ్మలకి పాదాభిషేకం చేశారు. ఇంత ప్రయో జకులను చేసిన తల్లిదండ్రులను సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాలలో స్థిరపడ్డ చిన్న పెద్ద అందరూ రావడం గర్వంగా ఉన్నదని అన్నారు .దాదాపు170 మంది పాల్గొన్నారు. అనంతరం గోమాతకు పూజ చేసి గోమాతను దానం చేశారు. అనంతరం మూడుతరాల వారువారి వారి అనుభూతులను పంచుకున్నారు.శుచి రుచి కరమైన భోజనాలు చేసి వయసుకు తగ్గట్టు డాన్సులు వేశారు.

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బెల్లంపల్లి, నవంబర్ 3, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండ లం రేపల్లె వాడలో సోమవారం పత్తి కొను గోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, సీసీఐ పత్తి కొను గోలు కేంద్రాల్లోనే మద్ద తు ధర లభిస్తుందని అన్నారు. రైతులు నాణ్యమైన పత్తి తీసుకు వచ్చి పూర్తి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు, తహసీల్దార్ జ్యోత్స్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్ ఈసా, నాయకులు మసాడి తిరుపతి, బత్తుల రవి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు



**ఖానాపూర్ నవంబర్ 03 (జనంసాక్షి):** పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 41వ వార్షికోత్సవ వేడుకలు వైభవపేతంగా నిర్వహిస్తున్నారు. సోమవారం వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు చక్రపాణి వాసుదేవాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నరసింహమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన మహిళా భక్తులు స్వామివారి కుంకుమార్చన పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కార్తీక మాసం ప్రాధాన్యత, విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అడ్డగట్ల రాజన్న, నిమ్మల రమేష్ లతోపాటు కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐలో చేరికలు



**బెల్లంపల్లి, నవంబర్ 3, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కేంద్రంలో సోమవారం విద్యార్థి, యువకులు సిపిఐ మండల కార్యదర్శి కొండు బానేష్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన రాచర్ల అజయ్, ఒంద్రే రాజేష్, ఆత్రపు ప్రశాంత్, తాళ్లపల్లి సాయికుమార్, బోరె గట్టయ్య, వేములవాడ నరేష్, వేణుగోపాల్, అరవింద్, సోహైల్ లను సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు లింగం రవి, కొంకుల రాజేష్, ఎలిగేటి బీమేష్, కంబాల చందు పాల్గొన్నారు.

## తేమ శాతం వచ్చిన వెంటనే తూకం వేయాలి

### తహసిల్దార్ సుజాత రెడ్డి



**ఖానాపూర్ నవంబర్ 03 (జనంసాక్షి):** వడ్లు తేమ శాతం వచ్చిన వెంటనే తూకం వేయాలని తాహసిల్దార్ సుజాత రెడ్డి వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పడిగల భూషణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తేమశాతం పరిశీలన యంత్రంలో వడ్లు వేసి వడ్ల తేమ శాతాన్ని ఆమె పరిశీలించారు. అలాగే రైతులకు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచి వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే సీఈవో ఆశన్నకు పలు సూచనలు చేశారు. వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణ ఉన్నారు.

## వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

- నకిలీ విత్తనాలతో నష్టపోయామని,రాములు తండా,చిర్రకుంటా తండా,గ్రామల రైతులు ఫిర్యాదు



**గూడూరు,నవంబర్ 03 (జనంసాక్షి):** వరి పంట తాలు రావడంతో వ్యవసాయశాఖ ఉన్నతాధికారులకు పోనుగోడు, రాములుతండ, చిర్ర కుంటా తండాల బాధిత రైతులు నకిలీ విత్తనాల ఇచ్చి మోసం చేశార ని గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ కు ఫిర్యాదు చేశారు.ఈ విషయం పై వ్యవసాయ శాఖ అధికారి జిల్లా అ ధికారుల కు సమాచారం ఇవ్వడంతో స్పందించిన కృషి విజ్ఞాన మల్యాల వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ దిలీప్, క్రాంతిలు సోమవారం పొనుగోడు,రాములు తండా, చిర్రకుంట తండ గ్రామాలలో ఉన్న వరి పంట పొలాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వరి పంటను పూర్తిగా పరిశీలించా మ ని,హైదరాబాద్‌కు నివేదికను అందజేసి,ఈ సిడ్స్ పై పరిశోధన చేసి రైతుకు న్యాయం జరిగేల ప్రయత్నం చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు మురళి,గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్‌తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## పంట నష్టం సర్వే షెడ్యూల్



**బెల్లంపల్లి, నవంబర్ 3, (జనంసాక్షి):** తుఫాన్ కారణంగా పంటలు నష్ట పోయిన రైతుల పంట నష్టం సర్వే షెడ్యూల్ ను మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ వివరించారు. రేపు ఉదయం 9 గంటలకు పెర్కపల్లి గ్రామంలో, 11 గంటలకు దుగ్నేపల్లి గ్రామంలో, 2-30 గంటలకు రంగపేట గ్రామంలో పంట నష్టం సర్వే చేయనున్నామని, ఈనెల6న 9 గంటలకు లం బాడితండా గ్రామంలో, 10:30 గంటలకు తాళ్లగురిజాల గ్రామంలో, ఒంటి గంటకు మాల గురిజాల గ్రామంలో, 2.30 గంటలకు బట్వాన్ పల్లి గ్రామంలో, ఈనెల7న ఉదయం 9:30 బుచ్చయ్య పల్లీ గ్రామంలో, 10:30 గంటలకు అకెనపల్లి గ్రామంలో, 2గంటలకు లింగాపూర్ గ్రామంలో, 3 గంటలకు పాత బెల్లంపల్లి గ్రామంలో సర్వే ఉంటుందని వివరించారు. ఇటీ వల కురిసిన అకాల వర్షాల వల్ల వరిపంట నష్టపోయిన రైతులు లంబా డితండా హనుమాన్ గుడి వద్ద, తాళ్ళగురిజాల రైతులు ఆటో స్టాప్ వద్ద, ఏఈఓ ద్వారా పంట నష్ట సర్వే నమోదు చేయించుకోవాలన్నారు. ఆన్లైన్లో, ఏఈఓ ఫోన్‌లో అప్‌లో పంట ఫొటోస్ తీసి అప్లోడ్ చేస్తారని వివరించారు. ఎవరైనా అదుబాటులో లేకపోతే తదుపరి నష్టం అంచనా వేయలేమన్నారు. రైతులు అందుబాటులో ఉంది సంబంధిత ఏఈఓలకు సహకరించాలన్నారు.

## విద్యార్థులతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




**వరంగల్ ఈస్ట్, నవంబర్ 3 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి ప్రైవేట్ డిగ్రీ ఫీజు ఇంజనీరింగ్ కళాశాలల నిరవధిక బందుకు యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదాన్ రాణి రుద్రమదేవి జంక్షన్లో యూఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది అనంతరం యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8500 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు అదే విధంగా కళాశాలల యాజ మాన్యాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే తమ కళాశాలలో నడప లేమని పలుమార్లు చర్చించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఓడ దాటాక ఓడ మల్లయ్య ఓడ దాటిన తర్వాత బోడి మల్లయ్య అన్న చందంగా కళాశాల యాజమాన్యాలను మభ్యపెట్టి దీపావళి వరకు 900 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేస్తామని చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరించిందని అన్నారు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 23 నెలలు గడుస్తున్నప్పటికీ స్కాలర్షిప్ ఫీజు రిబర్స్మెంట్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యాసంస్థల యాజ మాన్యాలను విద్యార్థులను ఆదుకునే విధంగా బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున కళాశాల యాజమాన్యాలు మరియు విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున లాంగ్ మార్చ్ ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో యూఎ స్ఎఫ్ఐ జిల్లా నాయకులు జిల్లా మహేష్ విష్ణువర్ధన్ అరవింద్ సుశీల్ నవ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు నిర్భయంగా ప్రజా దివాస్ లో ఫిర్యాదు చేయాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (జనంసాక్షి):**ప్రజలు నిర్భయంగా ప్రజా దివాస్ లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమాన్ని, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 16 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు



**నర్సంపేట నవంబర్ 3 ( జనం సాక్షి)**గొప్ప మనసు చాటుకున్న అధ్యాపకులు పూర్వ విద్యార్థులను చదువుకున్న రోజుల్లో తమతో కలివిడిగా ఉంటూ, కళాశాలలో తమకు అన్ని రకాలుగా అందు బాటులో ఉన్న ఆఫీస్ అసిస్టెంట్ అకాల మరణం వేణు నర్సంపేట నుండి మహేశ్వరం జూనియర్ కళాశాల ఆఫీస్ అసిస్టెంట్ గ పనిచేసేవారని విద్యార్థులు పేర్కొన్నా రు అతను భార్యకు పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం 50,000 అందజేసినట్టు విద్యార్థులు తెలిపారు సుదూర ప్రాంతాల్లో ఎక్కడెక్కడో వారు స్థిరపడి ఉన్నా తమను ఓ తమ్ముడిగా భావించి కళాశాలలో ఎప్పటికప్పుడు తన సహాయసహకారాలు అందించిన ఆయన కుటుంబానికి ఉడతాభక్తి సాయమనుకొని మేము వారందరు ఏకమయ్యారు 2006 నుండి 2010వరకు అదే కళాశాలలో పని చేసిన అధ్యాపకులు . ందించినట్టు వారు తెలిపారు

# విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

### హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి..



**భీమదేవరపల్లి, నవంబర్ 03 (జనం సాక్షి):**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో ఉన్న పి.వి.రంగారావు గురుకుల పాఠశాలలో ఇటీవల చోటుచేసుకున్న విద్యార్థి ఆత్మహత్య ఘటన నేపథ్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యం భావోద్వేగ స్థైర్యంపై అవగాహన పెంపొందించేందుకు సోమవారం కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి,విద్య, వైద్య,పోలీసు శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. విద్యార్థులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు సమిష్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు ఉద్ఘాటించారు. ఈసమావేశంలో డీఎంహెచ్ఓ,అప్పయ్య, ఎంఈఓ సునీత,స్థానిక ఎస్సై దివ్య,సైకియాట్రిస్ట్ డా. ప్రహసిత్,ఎన్జీఓ డైరెక్టర్ డా.ఆచార్య, డా.రహ్మాన్,డా. రూబీనా తదితరులు పాల్గొని విలువైన సూచనలు చేశారు. డా.ప్రహసిత్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో మానసిక ఒత్తిడికి తల్లిదండ్రుల అంచనాలు సహచరుల ప్రభావం వంటి అంశాలే ప్రధాన కారణాలుగా మారుతున్నాయని తెలిపారు. చిన్న వయసులోనే భావోద్వేగ స్థైర్యం పెంపొందించేందుకు కౌన్సెలింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యాసంస్థలో కౌన్సెలింగ్ సదస్సులు, అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి మానసిక మద్దతు అందించారు. ఒత్తిడిని తట్టుకునే శక్తి పెంచేమార్గదర్శకాలు శ్రద్ధాభావం సానుకూల ఆలోచన వంటి అంశాలపై నిపుణులు సూచనలు చేశారు. అనంతరం అధికారులు ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గురుకుల విద్యార్థులకు సురక్షితమైన ఒత్తిడి రహిత విద్యా వాతావరణం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం ప్రతి స్థాయిలో సమిష్టిగా విద్యార్థుల మానసిక సంక్షేమంపై దృష్టి సారించాలని అన్నారు.

## వరద బాధితులను ఆదుకుంటాం :జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 3 (జనం సాక్షి)** :హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐఏఎస్ వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రేస్స,జిల్లా అధికారుల వెల్ఫేర్ సంఘం, పంచాయతీ రాజ్, భగీరథ మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్,ఐటిఐ తదితర సంఘాల సహకారంతో 500 నిత్యవసర సరుకుల కిట్స్ మరియు బెడ్ షీట్స్ పంపిణీ చేయుట కొరకు ఏర్పాటుచేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి కావలసిన నిత్యవసర సరుకులు మరియు బెడ్ షీట్స్ అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులు సామాజిక బాధ్యతగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు ముందుకు వచ్చేలా చేసిన టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, తదితర సంఘాల నేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ కలెక్టర్ టీఎన్జీవో మరియు టీజీవో నేతలను పిలిచి మన వంతుగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు సహాయం అందించాలని కోరడం తో వెంటనే ఉద్యోగులు మన స్ఫూర్తిగా ముందుకు వచ్చారని పేర్కొన్నారు. సందర్భంగా కలెక్టర్ గారు ఇంత చక్కటి కార్యక్రమంలో ఉద్యోగులను భాగస్వామ్యం చేయడం హర్షనీయమని వారికి ఉద్యోగ సంఘాల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్, సహకార శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్రావు, డి ఆర్ డి ఓ పిడి మేన శ్రీనివాస్, ట్రేస్సా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట ఎమ్మార్వో బావుసింగ్,ఆసనాల శ్రీనివాస్ ,జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు డాక్టర్ ప్రవీణ్, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికిల రాజేష్, పోలురాజు, దాస్య నాయక్, రాజ్యలక్ష్మి , ఎంపిడిఓ ల సంఘం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ ల సంఘం రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్



**గంగారం నవంబర్ 03 (జనం సాక్షి)**భారత విప్లవద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవ వీరులకుల ఆశయాలు కొనసాగిస్తామని సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ నవంబర్ 1 నుంచి 7 వరకు జరపాలని ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని కోడిసెలమిట్ట,పందెం గ్రామాలలో సంతాప సభలు జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో పేదరికం,నిరుద్యోగం, ఆకలి చావులు,వలసలను నిరోదించడానికి నూతన ప్రజాస్వామ్య విప్లవ లక్ష్యంగా సాగిన పోరా టాలలో అమూల్యమైన ప్రాణత్యాగాలు చేసిన వీరులను స్మరించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన పాలక పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను, మోసపు వాగ్దానాలతో కాలం వెళ్ళదిస్తున్నారని అన్నారు. అవినీతి, అక్రమాలు, బంధుప్రీతి కుంభకోణాలు చేస్తూ ప్రజలపై సాగిస్తున్న అక్రమ పద్ధతులపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు. దేశంలో మతోన్మాదం వికృత రూపం తీసుకొని కలిసిన మతాల మధ్య అపోహలు అనుమానాలతో మత ఘర్షణలను పెంపొందిస్తున్నారని అన్నారు. అట్టడుగు వర్గాలైన దళితులు ఆదివాసీలు గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలపై సాగుతున్న పీడన దోపిడీ అణిచివేతల వ్యతిరేకంగా నేలకొరిగారని అన్నారు. వారి లక్షమైన నూతన ప్రజాస్వామిక విప్లవం ఈ దేశంలో విజయవంతమైన అప్పు వారి లక్షమైన నూతన ప్రజాస్వామిక విప్లవం ఈ దేశంలో విజయవంతమైనప్పుడే వారికి నిజమైన నిజమైన నివాళి అని అన్నారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరసిల పోరాటాలను తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాస్ లైన్ డివిజన్ నాయకులు ఈక బిక్షం, మండల నాయకులు కుర్సం రంగయ్య, జోగ రాములు పూనెం రవి, తో పాటుగా సాయిలు, వెంకటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలి




## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల, నవంబర్ 3( జనం సాక్షి):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి మద్దతు ధరను పొందాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని బాలమురుగన్ ఇండస్ట్రీస్ కాటన్ మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తిలో తేమ లేకుండా రైతులు ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు . ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రైవేట్ వ్యక్తులకు పత్తిని అమ్ముకొని నష్టపోవద్దని పంట సరుకును తీసుకొ చ్చేముందు కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. సీసీఐ అధికారులు, మిల్లర్ల నిర్వాహకులు రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించాలన్నారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి ఆర్థికంగా నష్టపోకుండా మండలంలోని రెండు కాటన్ మిల్లులలో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఇంచార్జ్ కార్యదర్శి షరీఫ్, సీసీఐ అధికారి పట్టాభిరామయ్య, మిల్లు యాజమాని బచ్చు భాస్కర్,ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి రఫీ, సూపర్వైజర్ సూపర్వైజర్ రాజేందర్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా నాయకులు మధువంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమురయ్య, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కామిడీ రత్నాకర్ రెడ్డి, సతీష్, శ్రీనివాస్, రవీందర్, అల్ల కొండ కుమార్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఆకుల ఆది రెడ్డి, బొచ్చు రాజు, పడిదెల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లను 9వ,షెడ్యూల్లో చేర్చాలి



ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ నాయకులు.
బిసి జేఏసీ చైర్మన్ చీర బిక్షపతి,కన్వీనర్ కట్ల విష్ణు.

**గూడూరు,నవంబర్ 03(జనంసాక్షి):**బీసీ లకు 42శాతం రిజర్వేషన్లను 9వ, షెడ్యూల్లో చేర్చాలని గూడూరు మండల బీసీ జేఏసీ చైర్మన్ చీర బిక్షపతి,కన్వీనర్ కట్ల విష్ణు తెలిపారు.బీసీ రిజర్వేషన్ సాధన సమితి పిలుపుమేరకు సోమవారం గూడూరు మండల కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో నాగ భవాని కి వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా బిసి జేఏసీ చైర్మన్ చీర బిక్షపతి,కన్వీనర్ కట్ల విష్ణు మాట్లాడుతూ బిసి లకు 42శాతం విద్య,ఉద్యోగ,స్థానికసంస్థల్లో రిజర్వేషన్ బిల్లులను 9వ, షెడ్యూల్లో చేర్చాలని,నిబద్ధతతో కామరెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు, రాష్ట్ర ప్రభుత్వం బిల్లు నెంబర్ 3 మరియు 4ద్వారా మార్చ్ 2025 లో విద్య, ఉద్యోగాలు, మరియు స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అమోదించింది.ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత 7నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయని,రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం సమావేశాలు ఏర్పాటుచేసి కేంద్రంపై ఒత్తిడిపెంచి 9వ,షెడ్యూల్లో అమలాయ్యేటట్లు, బాధ్యతను తనపై వేసుకొని ఆదిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈఅంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని,రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈబిల్లులను రాజ్యాంగంలోని 9వ, షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ వారు చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ముఖ్య నాయకులు ముక్తవరపు సత్యనారాయణ,గుర్రపు యాకంబ్రం,మేరెడ్డి సురేందర్ ,రాసమళ్ళ వెంకన్న,నూకల ఉపేందర్,నూకల సురేందర్ ,పొడిశెట్టి సురేష్,పానుగంటి వీరస్వామి,మేరుగు మల్లయ్య,గంధసిరి రవీందర్, చేరాలు,పగిడిపాల మల్లయ్య,బుసాని సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థకు కొమ్ముకాస్తున్న పత్తి మిల్లర్లు

## రైతులకు తేమ పేరుతో హరిగోశ

**నెక్కొండ, నవంబర్ 3 (జనం సాక్షి),** నెక్కొండ మండల కేంద్రంలోని భవాని పత్తి మిల్లు లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించి రెండు రోజులు అవుతుంది, పత్తి రైతులకు తేమ పేరుతో పొద్దుందాక రైతు పత్తి బండ్లను ఆపి, దళారి తీసుకొచ్చిన పత్తిని కొనుగోలు చేసి వారి తేమ తక్కువొస్తుంది, అందుకే పత్తి లోడ్ ఉన్న బండ్లు పాస్ అయితున్నాయని, రైతులకు మాత్రం ఆరబెట్టుకుని తీసుకురావాల్సిందిగా తిరిగి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు మాసాలు కష్టపడి పండించి చివరికి తక్కువ ధరకే అమ్ముకోవాలని ఆందోళన చెంచుతున్నారు. రైతులకు న్యాయం జరిగే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. వాన కాలం సీజన్లో వర్షాలు ఎక్కువ ఉండడం వలన పత్తి తేమ ఉన్నట్టు కనిపిస్తుందని రైతులు చెప్తున్నారు, రైతులకు పత్తి అమ్ముకునే విధంగా ప్రభుత్వ అధికారులు సిసి అధికారులతో మాట్లాడి రైతులు ఇబ్బంది కలగకుండా చూడాలని పత్తి రైతులు వేడుకుంటున్నారు.



# అధ్యయన పర్యటనలో సత్కారం



**ఖానాపూర్ నవంబర్ 03 (జనం సాక్షి)**రైతులకు వ్యవసా యంలో ఉపకరించే విధంగా వ్యవసాయ విధివిధానాలపై అధ్యయనం చేసేందుకు ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సభ్యులు అధ్యయన పర్యటనకు వెళ్లారు. సోవ ఎవారం పర్యటన ఆరంభించిన కమిటీ సభ్యులు మహారాష్ట్ర సరిహద్దులోని బోకర్ వ్యవసాయ మార్కెట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పాలకవర్గ సభ్యులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్ తో పాటు పాలకవర్గం సభ్యులను శాలువాలతో సత్కరించారు.

# కళాశాలను సందర్శించిన డిఐఈఓ



**బెల్లంపల్లి, నవంబర్ 3, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను సోమవారం డిఐఈఓ కటకం అంజయ్య సందర్శించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, విద్యార్థుల హాజరు శాతం, ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నిషన్ సిస్టం)లో నమోదైన హాజరు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు ప్రతిరోజూ హాజరవుతూ హాజరు శాతాన్ని పెంచుకోవాలని, రాబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సమర్థంగా సిద్ధమవ్వాలని సూచించారు. హాజరు శాతం పెరగడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్ణయించుకొని కృషి చేయాలని ఆయన ప్రోత్సహించారు. అనంతరం అధ్యాపక బృందంతో సమావేశమై వారి టీచింగ్ డైరీస్, బోధన ప్రక్రియలను పరిశీలించారు. ఈ ప్రతి గ్రూప్ ఇన్చార్జి లెక్చరర్ తమ గ్రూప్లో విద్యార్థుల హాజరు శాతం 100% ఉండేలా కృషి చేయాలని ఆదేశించారు. తక్కువ హాజరు ఉన్న విద్యార్థులను తల్లిదండ్రుల ద్వారా ప్రోత్సహించి, కళాశాలకు నిరంతరం హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు విద్యార్థులలో శ్రద్ధ, క్రమశిక్షణ నిరంతర హాజరు ఎంతో కీలకమని సూచించారు. ఆయన వెంట ప్రిన్సిపల్ ఆవునూరి అంజయ్య, అధ్యాపకులు, అధ్యాపకేతరులు ఉన్నారు

# ఆయిల్ ఫామ్ సాగు ఎంతో లాభదాయకం

## గ్రామాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచాలి



**మంగపేట నవంబర్ 03(జనంసాక్షి)**రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని తద్వారా మంచి లాభాలను పొందవచ్చని ఉద్యాన శాకాధికారి లావణ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఉద్యాన శాఖ, కే ఎన్ బయోసైన్సెస్ ల ఆధ్వర్యంలో మండలంలోని నాలుగు క్లస్టర్లకు సంబంధించిన రైతులకు, ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం పెంచాలని ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఆయిల్ ఫామ్ ఒక్క సాగు విధానం నీటి వనరులు, ఫర్టిలైజర్ యాజమాన్యం, చీడపీడలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ తదితర విషయాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో సాగుకు రైతులను ప్రోత్సహించాలని రైతు పొలం పట్టా, వన్ బి పత్రం, ఆధార్, బ్యాంకు పాస్ బుక్, పాస్ ఫోటో లను ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ లు మహేష్ , గాయత్రి, మౌనిక, భావన, ఈజీఎస్ టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్స్, ఐకేపీ సీసీ లు, ఎఫ్పిఓ, జిసిసి, ఐకెపి, మ్యాక్స్, పిఎసిఎస్ సెంటర్ ఇన్చార్జి లతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైన్స్, బెల్ట్ షాపులను తరలించాలి

**చిట్యాల, నవంబర్ 3( జనం సాక్షి ):** విద్యాసంస్థల సమీపంలో ఉన్న వైన్ షాపు, బెల్ట్ షాపులను తరలించాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, వీసీ కే పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్, డివైఎఫ్ ఎల్ జిల్లా కార్యదర్శి భూక్య నవీన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో విద్యార్థులతో నిరసన తెలిపారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వైన్, బెల్ట్ షాపులను తరలించాలని తెలిపారు. ప్రజల భద్రత కోసం వైన్ షాపులు, విద్య సంస్థలకు మధ్య కనీస దూరం ఉండాలని చట్టం నిర్దేశిందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



# అందరం కలిసి ఈశ్వర స్వామి గుడి నిర్మిద్దాం

- దేవాలయ చైర్మన్ పండుగ భద్రయ్య
- చైర్మన్ ఆధ్వర్యంలోనే గుడి నిర్మాణం జరగాలి
- అర్చకుడు సౌమిత్రి లక్ష్మణాచార్యులు



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 03 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండలో గల శ్రీ సీతరామ చంద్ర స్వామి దేవస్థానం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న ఈశ్వర స్వామి ఆలయంను అందరం కలిసి నిర్మించు కుందామని, వ్యక్తిగతంగా ఎవరు సొంత నిర్ణయాలు తీసుకోవద్దని సీతారామచంద్రస్వామి దేవస్థాన చైర్మన్ పండుగ భద్రయ్య అన్నారు. మండలంలోని తాటికొండలో గల శ్రీ సీత రామచంద్ర స్వామి దేవాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పండగ భద్రయ్య మాట్లాడుతూ తాటికొండ గ్రామంలో గుట్ట దగ్గర ఉన్నటువంటి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ముందు గల ఈశ్వరస్వామి ఆలయమును కొందరు వ్యక్తులు వారి ఆధీనంలోకి తీసుకొని గ్రామాని కి, గ్రామ ప్రజలకు సంబంధం లేకుండా, వారి సొంత నిర్ణయంతో శిధిలవస్థలో ఉన్న శివాలయంని పెకిలించి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసినారని అన్నారు. రామాలయానికి ఉన్నటువంటి చైర్మన్, ధర్మకర్తలు, అలాగే గ్రామ ప్రజలకు తెలుపకుండానే, గ్రామ అర్చకు డు స్థానాచార్యులకి కూడా తెలుపలేదని, అదే కాకుం డా వేరే గ్రామం నుంచి పూజారులని తీసుకొని వచ్చి గ్రామ కట్టుబాట్లని పక్కనపెట్టి పూజలు నిర్వహించినా రని అన్నారు.గ్రామంలో ఉన్నటువంటి అన్ని కుల పెద్ద మనుషులు, చైర్మన్,ధర్మకర్తల సమక్షంలో ఇప్పుడున్నటువంటి చైర్మన్ అర్చకులు స్థానాచార్యుల ఆధ్వర్యం లో జరగాలని నిర్ణయం తీసుకున్నారు. గ్రామ వాస్తవ్య డు, అర్చకుడు సౌమిత్రి లక్ష్మణాచార్యులు మాటాడు తూ ఎవరు ఎలాంటి సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఈశ్వర స్వామి దేవాలయ నిర్మాణం చైర్మన్, స్థానిక అర్చకుని ఆధ్వర్యంలో జరగాలని అన్నారు. గ్రామస్తులు అందరి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మా ణం చేపట్టడంకోసం ఈనెల 6వ తేదీన అన్నికుల సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి అందరి సమక్షంలో నిర్మాణం చేపట్టడం జరుగుతుంద న్నారు. దీనికి గ్రామస్తుల అంతా సహకరించాలని కోరా రు. ఈకార్యక్రమంలో ప్రధాన అర్చకుడు వరుణాచార్యు లు, మార్క శ్రీనివాస్, ఎడమ కట్టమలు, ఐలోని సుధాకర్, మేకల మల్లేశం, కోరుకోప్పుల మహేందర్, తాటి కొండ సంపత్ కుమార్, పోకల నారాయణ, పొన్నం శ్రీనివాస్, పొన్నం రఘు, పర్శ రాజు, నల్ల స్వామి, నీల కుమార్, బలిజ రాజు, రత్నాకర్ రెడ్డి, ఐలోని కిరణ్, బర్మ మల్లేశం, మారపాక శ్రీనివాస్,మారపాక రాజయ్య, మార పాక మధుబాబు, కుసుమ రమేష్,వక్కల రాజు, రాజేశ్వర్, ఉబ్బని రాజు,చిరంజీవి, ఐలోని రవి, బొల్లం నాగరాజు, ఉబ్బని రాజు,బిక్షపతి, రమేష్ పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

- జేఏసీ కన్వీనర్ కే.ప్రతాప్



**పరకాల, నవంబర్ 3 (జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేయాలని అలాగే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని నడికూడ మండలంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల కోఆర్డినేటర్ కోడెపాక ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ సాధనకై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ను ఏర్పాటు చేసి ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పోస్టులు, కమిషన్ బోర్డులు, సలహా మండలీ లో 90% ప్రాతినిధ్యం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చుక్క రత్నాకర్, పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



**చిట్యాల, నవంబర్ 3 (జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల కోఆర్డినేటర్ శీలపాక నాగరాజు అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో షేక్ ఇమామ్ బాబాకు బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో 42 శాతం విద్య ఉద్యోగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లు 9వ షెడ్యూల్లో చేర్పులు చేయాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని పిల్ నెంబర్ 3,4 ద్వారా మార్చి 2025లో విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు 42 శాంతానికి పెంచుతూ ఆమోదించింది. బిల్లు గవర్నర్ ఆమోదానకి ఏడు నెలలుగా కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించడానికి చర్యలు చేపట్టాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర శ్రీధర్ గౌడ్, పర్లపెల్లి కుమార్, పుల్ల అశోక్, నేరెళ్ల రమేష్, మట్టేవాడ కుమార్, గడ్డం కొమురయ్య, పొన్నం అశోక్ గౌడ్, ఎండి రషీద్, గుర్రం శ్రీనివాస్, సంపంగి సతీష్, మాచర్ల దయాకర్ గౌడ్, మోత వెంకటేష్, పెరుమండ్ల నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి కార్యదర్శి మృతికి సంతాపం



**బెల్లంపల్లి, నవంబర్ 3, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం టేకులపల్లి పంచాయతీ కార్యదర్శి పసికంటి సాగర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం నెన్నెల మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పసికంటి సాగర్ దశ దినకర్మకు హాజరై సాగర్ కుటుంబ సభ్యులకు సంతాపం ప్రకటించారు. టేకులపల్లికి బదిలీకి ముందు నెన్నెల మండల కేంద్ర పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి అందరితో కలివిడిగా ఉండేవాడని, సాగర్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందాల్సిన సాయంలో దగ్గరుండి మంజూరు అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నెన్నెల ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో నరేష్, పంచాయతీ కార్యదర్శులు పద్మనాభం, రంజిత్, సతీష్ పాల్గొన్నారు.

## కట్టు కాలువపై కల్వర్టు నిర్మించాలి

**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 03 (జనంసాక్షి) :** రైతులు వ్యవసాయ భూములకు పోయే విధంగా కట్టు కాలువపై కల్వర్టు నిర్మించాలని సిపిఐ మండల కార్య దర్శి సముద్రాల రాజు అన్నారు.సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ని చాగల్లులో గల చెరువును సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దికుంట చెరువునుం డి బొచ్చెరువు కాలువ వర్షాకాలంలో కాలువ నుండి వచ్చే నీరు రైతులకు వ్యవసాయ భూములకు అడ్డుక ట్టగా నిలిచింది అన్నారు. వర్షం ఎక్కువ పడి నీరు వ్యవసాయ పొలాలకు రైతులు వ్యవసాయ కూలీలు పనులకు పోకుండా అంతరాయంగా ఉంది ఈ కట్టు కాలువను ప్రభుత్వం గుర్తించి త్వరితగతిన కల్వర్టు ఏర్పాటుచేసి రైతుల కష్టాలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వ్యవసాయ భూములకు అంతరా యం కలగకుండా కల్వర్టు నిర్మించాలని కోరారు. ఈ కట్టు కాలువ వల్ల ప్రతి సంవత్సరం రైతులకు ఇబ్బంది కలుగుతుందని గ్రామ ప్రజలు వ్యవసాయ కూలీలు అందరూ వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ గ్రామకార్యదర్శి పొన్న సాయిలు,బూర్ల యాదగిరి, కుమార్,మండల సహాయ కార్యదర్శి జీడి ఆశీర్వాదం, తోట రమేష్, గుంటి కుమార్,బండారి యాదగిరి, ప్రభుదాస్, కూలీలు, రైతులు పాల్గొన్నారు.

## మామిడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



**బెల్లంపల్లి, నవంబర్ 3, (జనంసాక్షి):** మామిడి తోటలో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానవన విస్తరణ అధికారి కుమార్ అన్నారు. మామిడి తోటలో ఎరువులు వేసుకునే పద్దతిలో చెట్టుకు కొంచెం దూరంగా పాదులు చేసుకొని పాదులలో ఎరువులు వేసుకొని మట్టిని పైన కప్పివేయాలని సూచించారు. ఇలా చేయడం వల్ల ఎరువులు కొట్టుకు పోకుండా, భూమిలో వేర్లకు సమర్థవంతంగా ఎరువులు అందుతా యని సూచించారు.

## హరీష్ రావును పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

**పరకాల, నవంబర్ 3 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవలే మృతిచెందగా హైదరాబాద్ లోని వారి స్వగృహంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారిని పరామర్శించి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు ఉన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థినుల ఎంపిక

**పర్వతగిరి నవంబర్ 04 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా పరిధిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలోని అండర్-19 బాలికల విభాగంలో సాఫ్ట్ బాల్, క్యారమ్స్ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో ఆర్డీఎఫ్ వనితా అచ్యుతపాయి జూనియర్ కళాశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సోమవారం జరిగిన ఈ పోటీల్లో పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఆర్డీఎఫ్ వనితా అచ్యుతపాయి జూనియర్ కళాశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు పొందారు. క్యారమ్స్ విభాగంలో పి. హారిక (బైపీసీ ,ద్వితీయ సంవత్స రం), సాఫ్ట్ బాల్ విభాగంలో సి. హెచ్. రాజేశ్వరి, హెచ్. రాజేశ్వరి (బైపీసీ – ప్రథమ సంవత్సరం), జి. వెన్నెల (బైపీసీ – ద్వితీయ సంవత్సరం), హెచ్. స్రవంతి (ఎంపీసీ – ద్వితీయ సంవత్సరం) రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ విద్యార్థినులను అభినందిస్తూ,మా విద్యార్థినులు జిల్లా స్థాయిలో ప్రతిభ చాటినట్టే రాష్ట్ర స్థాయిలోనూ కీర్తి సాధించాలని. ఆకాంక్షిస్తు న్నానన్నారు. కళాశాల అకాడమిక్ హెడ్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ రాజు, ఏవో సతీష్, అధ్యాపకులు మహేశ్వర్, జయశంకర్, సంతోష్ కుమార్, శ్రీధర్, ధన్య, పీటీ కోకిల, శ్రీలత, సైదులు, గుంశావళి, ధనలక్ష్మి విద్యార్థినులను అభినందించారు.

## బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పై జిఎం సమీక్ష

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం ఎం శ్రీనివాస్ ఆర్కే 5 గని అధికారులతో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత,ఉద్యోగుల గైర్హాజరు సంబంధించిన అంశముల పై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.నవంబర్ నెలలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని తప్పనిసరిగా సాధించాలని,ఉద్యోగుల హాజరు శాతాన్ని మెరుగుపరచాలని,గనిలో ప్రస్తుతం ఏఏ డిస్ట్రిక్ లలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నారని,రక్షణ ఏర్పాట్లు, గనిలో సపోర్టింగ్ సిస్టం గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఉద్యోగులందరికీ ప్రతిరోజు సేఫ్ ఆపరేటింగ్ సిస్టంకు ఉద్యోగులందరినీ రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కలిగి ఉండేలా చేయాలని,గనిలో పనిముట్ల కొరత లేకుండా చర్యలు తీసుకో వాలని ,బొగ్గు నాణ్యత పెంచడానికి కావాల్సిన అంశాలను దృష్టిలో పెట్టు కొని పనిచేయాలని,రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధిస్తూ ప్రమాద రహిత సింగరేణిగా ముందుకు వెళ్లాలని అధికారులకు జిఎం సూచించారు.ఈ సమావేశంలో ఆర్కే 5,6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్,గని మేనేజర్ ,ఐఇడి అధికారి సాయి కిరణ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎల్కతుర్తి మార్కెట్ చైర్మన్ సంతాజి

**భీమదేవరపల్లి నవంబర్ 03 (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎల్కతుర్తి మండలం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సంతాజి అన్నారు.సోమవారం భీమదేవరపల్లి మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో కొత్తకొండ, వంగర,మాణిక్యాపూర్, గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి, వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం విక్రహించి ఏ గ్రేడ్ కు రూ. 2,389, బీ గ్రేడ్ కు రూ. 2,369 మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాల్లో రైతులకు అసౌకర్యం కలగకుండా తగిన వసతులు కల్పించడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు తరలించాలని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఏపీఎం వేణు,డైరెక్టర్లు మ్నొండయ్య,వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్,పోగుల శ్రీకాంత్,



అశోక్ ముఖర్జీ,డబ్బా శంకర్, ఏఈఓఎస్ కమలహాసన్, నాగరాజు,సుమలత, సిసిఎస్ సదానందం, అశోక్,కర్ణాకర్,పద్మ,వివో ఎస్ అమరావతి, కవిత, కమల,సోని, షబాన కవిత, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును

### పరామర్శించిన నాగుర్ల



**పరకాల, నవంబర్ 3 (జనంసాక్షి):** తెలంగాణ మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు అకాల మరణం చెందగా హైదరాబాదులోని వారి నివాసంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు సత్యనారాయణ రావు చిత్రపటానికి నివాళులర్పించి హరీష్ రావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తాటికొండ దేవస్థాన భూమిని సర్వే చేసిన అధికారులు



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 03 (జనంసాక్షి) :** దేవాదాయ ధర్మాదాయ శాఖ, మాజీ ఉపముఖ్యమం త్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాల య భూములు అన్యక్రాంతం కాకుండా పరిరక్షించాలని ఆర్డీఓలకు ఆదేశాలు జారీ చేయగా సోమవారం రెవెన్యూ, ఎండోమెంట్ అధికారులు మండలంలోని తాటికొ ండ గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భూములను సర్వే చేయ డం జరిగిందని ఈవో లక్ష్మీ ప్రసన్న తెలిపారు. దేవాలయ భూముల రక్షణ చర్యల లోభాగంగా దేవాదాయశాఖ అధికారులు, ఎమ్మెల్యే ఆదేశాలమేరకు చిలుపూర్ మండలం, స్టేషన్ ఘన్పూర్ మండలంలోని దేవాలయముల భూముల సర్వే నిమిత్తం స్టేషన్ ఘన్పూర్ డివిజన్ ఆర్డీవో ని ఆదే శించుట జరిగినది. ఆర్డీవో వెంకన్న సర్వే నిమిత్తము రెండు మండలాల తాహసిల్దార్ల కు సూచనలు జారీ చేయగా వారు మండల సర్వేయర్లను పంపించగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయ కార్యనిర్వాహ ణాధికారిని బిలక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో సర్వే పనులు చేయుట జరుగుతున్నదని,ఇందులోభాగంగా తాటికొండ గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం, చిన్నపెండ్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయము భూములను నిర్వహించడం జరు గుతున్నదని అధికారులు తెలిపారు.



# నూతన ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, నవంబర్ 3 (జనంసాక్షి):** ఇటీవల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకున్న వెంకట శివానంద్ ను చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, నాయకులు కందిక సునీల్ కుమార్, జంగిలి సంపత్, ఈసంపల్లి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబనికి అండగా

### పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,అక్టోబర్ 28(జనంసాక్షి):** మండలంలోని ఏకే తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు హలవత్ రమేష్ ఇటీవల మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,లేతకుల రంగా రెడ్డి,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్,కోలా సంపత్,మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి,ఉబ్బని సింహాద్రి,చందు లక్ష్మన్, పాల్గొన్నారు.

# అడెల్లి పోచమ్మ ఆలయ ధర్మ కర్తల ప్రమాణ స్వీకారం



**సారంగాపూర్, నవంబర్ 3 (జనంసాక్షి):** మండలంలోని శ్రీ మహా అడెల్లి పోచమ్మ ఆలయ నూతన డైరెక్టర్లు గా కొత్తపల్లి అనసూయ రాజేశ్వర్(ల్యాండ్ డోనర్) మామిడి నారాయణరెడ్డి ఇద్దరు ప్రమాణ స్వీకారం ఆలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహిం చారు. ఆలయ అధికారి రంగు రవి కిషన్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయించారు. వీరికి 11 మంది పాలక వర్గ సభ్యులు ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్, ఆలయ ఈవో భూమయ్య శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంలో పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసారంగాపూర్ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ హాదీ,నిర్మల్ మార్కెట్ చైర్మన్ సోమ్ భీమిరెడ్డి,మండల ప్రెసిడెంట్ బొల్లోజి నర్సయ్యా, వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి విలాస్ రావు, మాజీ జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అయిరా నారాయణ రెడ్డి, అట్ల పోత రెడ్డి బొమ్మిడ సత్యం, కోర్వ నవీన్ ,ముత్యం రెడ్డి,భూమారెడ్డి,సతీష్ రావు, మాధవ్ రావు, మార్కెట్ డైరెక్టర్ లు,టెంపుల్ డైరెక్టర్ లు,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో యువకుడి దారుణ హత్య



**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 03 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామం లో ముత్యాల సురేష్ (30)అనే యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన సోమవారం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన సురేష్ ను అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు భూమి విషయం మాట్లాడేం దుకు రమ్మని పిలిపించి పథకంప్రకారం హత్యచేసినట్లు చెబుతున్నారు. సురేష్ హత్య భూ వివాదంవల్లే జరిగిందని చెబుతున్నప్పటికీ పూర్తివివరాలు పోలీసుల విచారణలో తేలనున్నా యి. మృతుడికి భార్య, మూడు నెలల బాబు ఉన్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐఎడ వల్లి శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పల్ఫీ ఆరెంజ్ లో బొద్దింక అవశేషాలు



**రాయపర్తి, నవంబర్ 03 (జనంసాక్షి):** పల్ఫీ ఆరెంజ్ బాటిల్‌లో బొద్దింక అవశేషాలు కనిపించ డంతో బాటిల్ కొన్న వ్యక్తి కంగు తిన్నాడు .మండల ంలోని శివరామపురం గ్రామానికి చెందిన తాళ్లపల్లి సంతోష్ గౌడ్ తొర్రూర్ మండలం వెలికట్ట ప్రాంతంలోని ఓ దుకాణంలో గత కొద్ది రోజుల కిందట ప ల్పి ఆరెంజ్ బాటిల్ కొనుగోలు చేశాడు.మూత తియ్యక ముందే అందులో బొద్దింక అవశేషాలు కనిపించాయి.దింతో ఎం చెయ్యాలో తెలియక సదర్ దుకాణం యజమానిని అడిగినట్లు తెలిపారు. కాగా మరో బాటిల్ మాత్రమే ఇవ్వగలను చెప్పడన్నారు.చాలామంది తాగే కూల్ డ్రింక్చాలామంది తాగే కూల్ డ్రింక్‌లో ఇలా వస్తేఎలా అన్నారు.కేసు వెయ్యనున్నట్లు తెలిపారు.

# కొయ్యూరు యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**మల్హార్,నవంబర్ 03 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు సోమవారం మండలం లోని కొయ్యూరు గ్రా మ యూత్ కాంగ్రెస్ కమిటీని, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి ఆద్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొయ్యూరు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా లకావత్ రాజేందర్,ఉపాద్యక్షులుగా బిస్కుల అశోక్, కోట నరేష్, ప్రదాన కార్యదర్శిగా వేల్పుల ప్రశాంత్, కార్యదర్శిగా తోట రాధాకృష్ణ, కోశాధికారిగా గొట్టం దేవేందర్, అధికార ప్రతినిధిగా చేద దేవందర్, ప్రచార కమిటీ కన్వీనర్ గా కండెల క్రిష్టయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, మహిళా అధ్యక్షురాలు కొండ రాజక్క, బొమ్మ మల్లారెడ్డి, వేల్పుల వెంకటేష్, శశి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ



**బచ్చన్నపేట నవంబర్ 3 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం జన గామ జిల్లా వైద్య అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు ఆకస్మికంగా సందర్శిం చారు. అనం తరం పేషంట్లను పరామర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితి తెలు సుకున్నారు. హాస్పిటల్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి మందులు కొరతలేదు అని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సృజన. హెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్. డాక్టర్ సిద్ధి సుదర్శన్ రెడ్డి. డాక్టర్ ఉమా. ఫార్మసిస్టు సుకన్య. శ్రీనివాస్ ఉన్నారు.

## పంచలింగాల మహాదేవ స్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు



**ఆత్మకూర్, నవంబర్ 3 (జనం సాక్షి):** భారతదేశంలోనే ఏకైక దక్షిణముఖ పంచలింగాల మహాదేవస్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని ప్రత్యేక పంచామృతాల అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచలింగాల దేవాలయంలో తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ మాధవిలతో పాటు నేతలు భక్తులు పంచామృతాలతో ప్రత్యేక పూజలను వేద పండితులు పచ్చునూరి శ్రావణ్ శర్మ పర్యవేక్షణలో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయుల కాలం నుంచి పూజలు అందుకుంటూ పంచలింగాల శివాలయంలో భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించిన భక్తులు కోరిన కోరికలు తీరుస్తున్నామన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ కార్తీక మాసం ఇక్కడ ప్రత్యేక పూజలు చేసేందుకు హన్మకొండ నుంచి వచ్చి ఇక్కడ అభిషేకాలు చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్తీక మాసం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఇక్కడ పూజలు చేసుకుంటే మీ కోరికలు తీరుతాయని ఈ కార్యక్రమంలో భక్తులు నేతలు విశేషాపూజలు నిర్వహించారు.

## పంట నష్టం సర్వే సమగ్రంగా నిర్వహించాలి



**పాలకుర్తి, నవంబర్ 03(జనంసాక్షి)** మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన పంటల సర్వే సమగ్రంగా చేయాలని. జిల్లా కలెక్టర్ రిజ్వాన్బాషా షేక్ వ్యవసాయ అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని ముత్తారం గ్రామ శివారులోని నేల వాలిన వరిపంటను కలెక్టర్ సం దర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా తడిచిన ధాన్యం రంగుమారితే కొనుగోలు కేంద్రాలకు కాకుండా బాయిల్డ్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. మళ్లీ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు కోతకు వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు కేంద్రాలకు తరలించాలని అన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పత్తి. వరి, మొక్కజొన్నల పంటలు సర్వే సమగ్రంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట వ్యవసాధికారులు పరశురాం, శరత్ చంద్ర, పంచాయతీ కార్యదర్శి శిరీష ఉన్నారు.

## నీట మునిగిన కాలనీలను పరిశీలించిన కలెక్టర్

**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 3 (జనం సాక్షి):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ లోని రామన్నపేట, ఖిలా వరంగల్ పరిధిలోని మల్లు స్వరాజ్యం కాలనీలు నీటమునిగిన నేపథ్యంలో, కాలనీలలో చేస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని కలెక్టర్ సత్య శారదా దేవి ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం ద్వారా అందించేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. నీట మునిగిన గృహాలు, ఆస్తి నష్టం వివరాలను ఏన్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రహదారులు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, తక్షణ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, రెవెన్యూ అధికారులు, ఎన్యుమరేటర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## జాగృతి పోలీస్ కళాబృందంచే గురుకుల డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం




**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 3(జనంసాక్షి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మీల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్, ఎస్ఐ ఎల్.నరేష్ ఆధ్వర్యంలో జాగృతి పోలీస్ కళాబృందం నుండి పదిమంది పోలీస్ కళాకారులు పాటలు మరియు ఉపన్యాసాల ద్వారా వరంగల్ తూర్పు డిగ్రీ మహిళా కళాశాల రంగశాయిపేట విద్యార్థినులకు అనేకఅంశాల గూర్చి అవగాహన కల్పిస్తూ పాటల రూపంలో వినిపించారు. విద్యార్థులు తిరిగి వారు చెప్పిన అంశాలన్నిటిని మిగతా తన కుటుంబ సభ్యులకు చుట్టూ ఉన్న అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. సైబర్ నేరాలకు 1930, వివాదాలు తగాదాలు తలెత్తినప్పుడు ,గృహహింసకు 100 మరియు రోడ్డు ప్రమాదాలకు పాల్పడినప్పుడు108 , ఆకతాయిల వేదింపులకు షీటీమ్ నంబర్లకు వెంటనే ఫోన్ చేయాలని ,ఆ నంబర్లను విద్యార్థుల మనసులో ఇమిడిపోయే విధంగా అనేకసార్లు విద్యార్థులతో పలికించారు. సీఐ బొల్లం రమేష్ మాట్లాడుతూ అనేక అంశాలపై అవగాహన కలిగించారు. ఇలాంటి సందర్భాలలో ఫోన్ కాల్ వచ్చిన వెంటనే స్పందించి పోలీస్ శాఖ వారు తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ప్రమాదాలు జరిగిన తర్వాత కాకుండా ముందే జాగ్రత్త వహించాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి.స్రవంతి, అధ్యాపకులు తెలిపారు.

## కంటికి రెప్పలా దేశం కాపాడుతున్న రక్షక దళాలను అవమానిస్తారా

### భారతదేశ ప్రజలారా గుర్తించుకోండి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్

ఆత్మకూరు, నవంబర్ 3( జనం సాక్షి): భారతదేశంను సర్వనాశనం చేయాలని చూస్తున్న పాకిస్తాన్ త్రీవవాదుల ముస్లిం మోప్పు పొందడం కోసం భారతదేశ ప్రజలను రక్షణ దళాలను అవమానపరుస్తూ కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నేతలకు ఓట్లు వేస్తారా ఆలోచించండి అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ముస్లింల ఓట్ల కోసం శత్రువు దేశమైన పాకిస్తాన్ అనుకూలంగా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణలో హిందువుల ఓట్లతో గెలిచి కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు ద్రోహం చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. అకాల వర్షం కు రైతులు పంటలు కోల్పోతే వెంటనే 50వేల రూపాయలు ఎకరానికి పరిహారం అందించి ఆదుకోవాలని మొరపెట్టుకున్న కూడా పట్టించుకోవడం లేదన్నారు. వర్షం దెబ్బకు దెబ్బతిన్న గృహాలను ఎందుకు ఇందిరమ్మ గృహాలు కేటాయిస్తామని ప్రకటించలేదని వారు ప్రశ్నించారు. నిరుపేదలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ బి ఆర్ఎస్ పార్టీలకు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నిరుపేదల సంక్షేమ కోరుకునే బిజెపి పార్టీని ప్రజలు ఆదరించినప్పుడే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే రాహుల్ గాంధీచే పార్లమెంటులో బీసీలకు 42 శాతం ఇప్పించేందుకు బిల్లు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడ్డ ఆ చరిత్ర ఆ రెండు పార్టీలకు ఉందన్నారు. ఇప్పటికైనా బిజెపి పార్టీని ఆదరించి స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిపించుకోవాలని అన్నారు.



## చెస్‌లో రాణించడం అభినందనీయం

### తొర్రూరు ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి



**తొర్రూరు , నవంబర్ 3 ( జనం సాక్షి):** చెస్ క్రీడలో మండల విద్యార్థులు రాణించడం అభినందనీయమని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి తెలిపారు. తొర్రూరు మండలంలోని గోపాల గిరి గ్రామానికి చెందిన వెన్నమల్ల దస్నిక, దిలీషా అనే విద్యార్థు లు మహబూబాబాద్ సంక్షేమ బాలికల గురుకులంకు చెందిన చెస్ అకాడమీ లో తర్పీదు పొందుతున్నారు. దస్నిక, దిలీషా లు పలు ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్ స్థాయిలో ప్రతిభ కనబరుస్తు పేరు పొందుతున్నారు. దీనిపద్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో బి తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి వారిని శాలువాతో సన్మానించి ఆర్థిక సహాయం అందించారు. గోపాలగిరి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులైన వీరిని భవిష్యత్తులో కూడా అనుమాండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహకరిస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. చెస్ లో రాణిస్తే అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రాంతానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకువచ్చేందుకు ఈ క్రీడ దోహదపడుతుందన్నారు.

## నేటి నుండి ప్రయివేటు కళాశాలలు బంద్ పాటిస్తాం

**నిర్మల్ బ్యూరో, నవంబర్03, (జనంసాక్షి)** రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు నేటి నుండి నిరవాదక బంద్ కు పిలుపునిచ్చాయి. నిర్మల్ జిల్లాలోని 23 ప్రవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం సోమవారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వం రెండు సంవత్సరాలు , కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల నుండి మొత్తం నాలుగు సంవత్సరాలుగా డిగ్రీ కళాశాలల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని, జిల్లాలోని ప్రతి ప్రైవేటు డిగ్రీ కళాశాలకు రెండు నుండి మూడు కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని, విద్యార్థుల నుండి ఎలాంటి ఫీజు వసూలు చేయకుండా కేవలం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులతో కాలేజీలను నడిపిస్తున్నట్లు తెలిపారు. నిధులు లేకుండా కళాశాలలో నడపడం సాధ్యం కావడం లేదని, అందుకోసం ప్రభుత్వం స్పందించి నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక బంద్ పాటిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీసం విడతల వారీగానైనా ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు



# చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

అసెంబ్లీ పార్లమెంటు స్థానాల పునర్వ్యవస్థీకరణ పెంచే క్రమంలో ఈ యొక్క యాక్ట్ ను ఇవ్వడమైనది. 1976 సంవత్సరం లోక్ సభలో జరిగిన చర్చలో అప్పటి హెూం మినిస్టర్ శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఏరియా రిస్ట్రిక్షన్ ఎత్తివేయడమంటే, ఇప్పటికే ఎస్సీ / ఎస్టీగా గుర్తించబడిన వర్గం రాష్ట్రంలోని ఇతర ప్రాంతానికి వెళ్ళినపుడు ఆ హెూదా కొనసాగుతుంది. కానీ కొత్త ప్రాంతంలో మూలంగా ఆ హెూదా లేని వర్గం అక్కడికి వెళ్ళినంత మాత్రాన ఆ హెూదా పొందారు. ఏరియా రిస్ట్రిక్షన్ అంటే లోకూర్ కమిటీ రిపోర్టు ప్రకారం ఈ రాష్ట్రం ఒక ప్రాతంలో ఎస్టీగా ఉన్న వ్యక్తి ఇదే రాష్ట్రంలో మరో ప్రాంతానికి వెళ్ళినప్పుడు వారుని ఎస్టీలుగా పరిగణిస్తారు. కానీ ఆ ప్రాంతంలో ఉన్న అదే కులానికి చెందిన (స్థానికులను) వారిని ఎస్టీలుగా పరిగణించడం కుదరదని వారు లోక్ సభలో చెప్పడం అయినది. తెలంగాణ ప్రాంతంలో లంబాడ, బంజారలకు షెడ్యూల్ ట్రైబ్స్ రిజర్వేషన్ నిలుపుదల చేసే విధంగా ప్రభుత్వానికి నివేదికలు సమర్పించగలరని ఆదివాసి సంఘాల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ తెలంగాణ కోరడం జరిగింది. భవిష్యత్ కార్యాచరణ లో ఐటిడిఏ కార్యాలయం ఉట్నూర్ 24 నవంబర్ 2025న ముట్టడి,15 డిసెంబర్ 2025న ఐటీడీఏ కార్యాలయం మన్ననూరు ముట్టడి, 29 డిసెంబర్ 2025న ఐటిడిఏ కార్యాలయం భద్రాచలం ముట్టడి, ప్రభుత్వాలు స్పందించని యెడల ఎమ్మెల్యేల ఇల్లు ముట్టడి మరియు వంట వార్పు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. శీతాకాలపు సమావేశాలలో టీఏ సి లేక అసెంబ్లీ తీర్మానాలు చేయాలి. భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలలో సన్నాక సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఏటూరునాగారం ఏ ఎస్పీ శివ%శీ% ఉపాధ్యాయ ఆధ్వర్యంలో పోలీసులు అడుగడుగునా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ నాయకులు పూనెం శ్రీనివాస్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, వట్టం ఉపేందర్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్స్ ఉకే రవి, పాయం సత్యనారాయణ, వాసం రామకృష్ణ దొర, కొర్స నరసింహమూర్తి, సోయం కామరాజు, కోచ్-చైర్మన్స్ పూనెం రామచంద్రు, ముర్రం వీరభద్రం, వాసం నాగరాజు, కల్తీ కుమారస్వామి, చింత సర్వేష్ ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ ఈసాల సురేష్, మడి సాయిబాబు, చింత సమ్మయ్య, కుంజ రమాదేవి, కనీతి రాధ, అధికార ప్రతినిధి సోయం కన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనలకు లోబడి కొనుగోలు జరపాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, నవంబర్ 3, (జనంసాక్షి) :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కేంద్రంలోగల మహేశ్వరి కాటన్స్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి ప్రారంభించారు.

## ఎట్టకేలకు వీధుల్లో తిరిగిన జిపి ట్రాలీ ఆటో...



- జీడిగడ్డ తండ గ్రామంలో చెత్తాచెదారం, వ్యర్థాల తొలగింపు
- జనం సాక్షి కథనానికి స్పందన

**చెన్నారావుపేట, నవంబర్ 3(జనంసాక్షి) :** ఎట్టకేలకు జీడిగడ్డ తండా గ్రామ జిపి ట్రాలీ ఆటో వీధుల్లో తిరిగింది. సోమవారం జనం సాక్షి దినపత్రికలో జీడిగడ్డ తండా జిపి ట్రాలీ ఆటో ఎక్కడ.. అని వచ్చిన కథనానికి ఎంపీడీవో వెంకట శివానంద్ స్పందించారు. గ్రామంలో మరమ్మత్తులకు గురై మూలన పడవేసిన జిపి ట్రాలీ ఆటోను గ్రామపంచాయతీ కార్యదర్శి నగ్మ నాజ్మీన్, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ తో బయటకు తీయించారు. రోడ్లకు ఇరువైపుల ఉన్న చెత్తాచెదారాన్ని, సైడ్ డ్రైనేజీలలో పేరుకుపోయిన వ్యర్థాలను, ఇళ్లలో పేరుకుపోయిన చెత్తను తొలగింపజేసి డంపింగ్ యార్డ్ కు తరలించారు. అలాగే ఉప్పరపల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన డోజర్ తో గ్రామంలోని పరిసరాలను శుభ్రం చేయించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన పంచాయతీ కార్యదర్శి నగ్మ నాజ్మీన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎవరు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నగ్మ నాజ్మీన్ ఉపాధి హామీ టీఏ సురేందర్, ఉప్పరపల్లి, లింగాపురం ఫీల్డ్ అసిస్టెంట్లు గుగులోతు రమేష్, తప్పెట రమేష్, జీడిగడ్డ తండా, ఉప్పరపల్లి మల్టీపర్పస్ వర్కర్లు తులసీదాస్, గర్నెపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల పై దృష్టి సారించాలి

**విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయవద్దు...**

**జిల్లా పంచాయతీ అధికారిని కల్పన...**

**చెన్నారావుపేట, నవంబర్ 3 (జనం సాక్షి):** గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై దృష్టి కేంద్రీకరించాలని జిల్లా పంచాయతీ అధికారిని కల్పన అన్నారు. సోమవారం మండలంలోని పాపయ్యపేట గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులు, గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. మల్టీపర్పస్ వర్కర్లు పారిశుద్ధ్య పనుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటి చెత్తను అప్పుడు తొలగించి డంపింగ్ యార్డ్ కు తరలించాల న్నారు. అంతేకాక పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. జీడిగడ్డ తండా గ్రామంలో ట్రాలీ ఆటోను మరమ్మత్తులకు గురైతే మూలన పడేసినట్లు తన దృష్టికి వచ్చిందని ఇలాంటి సంఘటనలు ఎక్కడ పునరావృతం కావద్దన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోలను పంచాయతీ కార్యదర్శులు చెత్తాచెదారాన్ని తొలగించేందుకు విధిగా ఉపయోగించాలని సూచించారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేసినట్లు తన దృష్టికి వస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మండల పంచాయతీ అధికారి రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి కత్తెరపల్లి రాజు, మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

# వర్షాకాలం పంట కొనుగోలుకు సర్వం సిద్ధం

ఇవ్వటం జరిగినది.ఇప్పటి వరకు మొత్తం 185 ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవటం జరిగినది.అదేవిధంగా మొత్తం 185 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తార్పలిన్ కవర్లు 3700,తూర్పార యంత్రాలు 185, గ్రైన్ కాలిపర్ 182,పొట్టు తొలిచే యంత్రం 182, తేమ చూసే యంత్రం 185, తూకం వేసే యంత్రం 185,తేమను తీసే యంత్రాలు 4 మరియు ఖాళీ బస్తాలు 37,08,270 అవసరం ఉన్నవి.ఇప్పటి వరకు తార్పలిన్ కవర్లు 1318,తూర్పార యంత్రాలు 56, గ్రైన్ కాలిపర్ 25,పొట్టు తొలిచే యంత్రం 25, తేమ చూసే యంత్రం 81,తూకం వేసే యంత్రం 87,తేమను తీసే యంత్రం 4 మరియు ఖాళీ బస్తాలు 30,000 కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేయటం జరిగినది. జిల్లా యంత్రాంగం ఈ వానాకాలం 2025-26 సీజన్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు చర్య తీసుకొవడం జరుగుతున్నది.అదే విధం గా ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై జిల్లాలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రం టోల్ ఫ్రీ నెం. 9347416178 అదేవిధం గా పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ టోల్ ఫ్రీ నెం. 18004250033/1967 నకు ఫిర్యాదు చేయగలరనీ జిల్లా కలెక్టర్ తెలియజేశారు. 185 ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవటం జరిగినది.అదేవిధంగా మొత్తం 185 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తార్పలిన్ కవర్లు 3700,తూర్పార యంత్రాలు 185, గ్రైన్ కాలిపర్ 182,పొట్టు తొలిచే యంత్రం 182, తేమ చూసే యంత్రం 185, తూకం వేసే యంత్రం 185,తేమను తీసే యంత్రాలు 4 మరియు ఖాళీ బస్తాలు 37,08,270 అవసరం ఉన్నవి.ఇప్పటి వరకు తార్పలిన్ కవర్లు 1318,తూర్పార యంత్రాలు 56, గ్రైన్ కాలిపర్ 25,పొట్టు తొలిచే యంత్రం 25, తేమ చూసే యంత్రం 81,తూకం వేసే యంత్రం 87,తేమను తీసే యంత్రం 4 మరియు ఖాళీ బస్తాలు 30,000 కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేయటం జరిగినది. జిల్లా యంత్రాంగం ఈ వానాకాలం 2025-26 సీజన్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు చర్య తీసుకొవడం జరుగుతున్నది.అదే విధం గా ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై జిల్లాలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రం టోల్ ఫ్రీ నెం. 9347416178 అదేవిధం గా పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ టోల్ ఫ్రీ నెం. 18004250033/1967 నకు ఫిర్యాదు చేయగలరనీ జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



**నెక్కొండ, నవంబర్ 3( జనం సాక్షి) :** నెక్కొండ మండల కేంద్రంలోని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకే జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారని ,దీనిలో భాగంగా పాఠశాల విద్యార్థులకు సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని నెక్కొండ ఎంఈఓ బి రవికుమార్ అన్నారు. చెకుముకి సైన్స్ సంబురాలు -2025 గోడ పత్రికలను సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక బాధ్యులు, మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్,పాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. కార్యక్రమంలోమండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రావణ్ కుమార్ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ కార్తీక్ సిఆర్పిలు రమేష్, శ్రీనివాసచారి, కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత సాధించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**పాలకుర్తి, నవంబర్ 03(జనంసాక్షి) :** ప్రతి వినియోగదారుడు ఆర్థిక అక్షరాస్యత సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర కళ్యాణ మండపంలో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (విడ్స్) ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా నేతృత్వంలో ఆర్థిక అవగాహన కేంద్రాల కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ బ్యాంకింగ్ వినియోగాన్ని ప్రోత్సహించాలని, వాటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం బ్యాంక్ సౌకర్యాలను సులభతరం చేయాలని సూచించారు. అదే విధంగా సైబర్ నేరాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు వినియోగదారులను ఆర్థికంగా ఎదిగేందుకు ముందుండాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదర్, ఎంపీడీవో వేదవతి, వీడీఎస్ ఎస్టీవో ఎండి. పార్ధసారది. లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, ఏరియా కోఆర్డినేటర్ ఎన్. సంతోష్, క్లస్టర్ కోఆర్డినేటర్ దయాకర్. కౌన్సిలర్లు పసులాది ప్రశాంత్, రవివర్మ. స్వాతి. తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కొరకు లాలాయిగూడెం వాసుల మొర



**ములుగు ప్రతినిధి, నవంబర్ 03(జనంసాక్షి) :** నిరుపేదలమైన తమకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయలని ములుగు మండలం సర్వాపురం గ్రామపంచాయతీ పరిధిలోని లాలాయిగూడెం కు చెందిన 21 మంది మహిళలు ఈ రోజు కలెక్టర్ టీఎస్ దివాకర ని కలిసి తమ దరఖాస్తు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా లాలాయిగూడెం మహిళా బృందం మాట్లాడుతూ, మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు మొత్తం సర్వాపురం వారికే ఇచ్చారని, నలభై కుటుంబాలు గల తమ లాలాయిగూడెం ప్రజలను అదికారులు విస్మరించారని అన్నారు. ఇడ్లు లేని నిరుపేదలమైన మాకు తదుపరి విడతలోనైనా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని కలెక్టర్ ని, మంత్రి సీతక్కను వేడుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ దివాకర సానుకూలంగా స్పందించి మొదటి విడతలో ఐదు వేల ఇండ్లు మాత్రమే మంజూరు అయ్యాయని తదుపరి విడత సమయంలో లాలాయిగూడెం గ్రామస్తలు దరఖాస్తును తప్పక పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజావాణి సమయానికి అందుకోలేక ఆవేదన చెందుతున్న తమను అర్ధం చేసుకుని కలెక్టర్ వద్దకు తమను తీసుకువెళ్లి సమస్యను వివరించి తమ గోడు వెళ్లబోసుకునే అవకాశం కల్పించిన ప్రియ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పింగళి నాగరాజు కు లాలయిగూడెం మహిళలు ధన్యవాదాలు తెలిపారు. రుపేదలమైన తమకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయలని ములుగు మండలం సర్వాపురం గ్రామపంచాయతీ పరిధిలోని లాలాయిగూడెంకు చెందిన 21 మంది మహిళలు కలెక్టర్ ని కలిసి తమ దరఖాస్తు సమర్పించుకున్నారు.